క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కనిగిరి రూరల్: పట్టణంలోని రెండో సచివాలయం 4వ వార్డు చింతలపాలెంలో మంగళవారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

మినుముల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

వలేటివారిపాలెం: మినుముల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారి హేమంత్ భరత్‌కుమార్ తెలిపారు. మండలంలో రైతులు ఈ రబీ సీజన్లో సాగు చేసిన మినుములను ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులంతా సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ, ఉద్యానవన సహాయకుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం క్వింటాకు రూ.6,600 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుందన్నారు.

రైతులు అధికారుల సలహాలు పాటించాలి



పొగాకు రైతులతో మాట్లాడుతున్న బోర్డు అధికారులు

కనిగిరి రూరల్: పొగాకు రైతులు బోర్డు అధికారుల, సూచనలు సలహాలు పాటిచాలని ఒంగోలు ఆర్‌ఎం కార్యాలయ వేలం నిర్వాహణ అధికారి సిద్ధరాజు అన్నారు. కనిగిరి పరిధిలోని బల్లిపల్లి, మాచవరం, భూతం వారిపల్లి, గ్రామాల్లో సోమవారం రైతు మిత్ర బృందం, బోర్డు, ట్రేడ్ మిత్రులతో కలిసి అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రతినిధులు పొగాకు తోటలకు పరిశీలించారు. అంతర్ సేద్యం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. తోటల అంచుల్లో బంతి మొక్కలు, మొక్కజొన్న, ఆముదం వేయాలని కోరారు. లద్దె పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. బ్యారన్ కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పొగాకు గ్రేడింగ్‌లో అన్య పదార్థాలు వేరు చేయాలని తెలిపారు. పొగాకు మండెలను వారానికి ఒక సారి తిప్పుకోవాలన్నారు. కార్యక్రమంలో వేలం నిర్వాహణ అధికారి పీకే రవీంద్ర, ఫీల్డ్ అధికారులు షారూఖ్, ప్రసాద్, రవి బాబు, కంపెనీ ప్రతినిధులు రామాంజనేయులు, శ్రీనివాస్, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తినాయుడుకి సన్మానం



కీర్తినాయుడును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

లింగసముద్రం: పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించేందుకు సైకిల్‌పై ఒంగోలు నుంచి ఢిల్లీ వెళ్లిన కీర్తినాయుడిని స్థానిక కేఆర్‌జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సూర్యప్రకాశరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరులకు నివాళులర్పించేందుకు సైకిల్‌పై 2 వేల కిలోమీటర్లు ప్రయాణం సాగించడం గర్వించదగ్గ విషయమన్నారు.

మామపై అల్లుడి దాడి

మార్కాపురం: పాత కక్షలను మనసులో పెట్టుకొని మామపై అల్లుడు పదునైన ఆయుధంతో దాడి చేశాడు. ఈ సంఘటన సోమవారం మండలంలోని జమ్మనపల్లిలో జరిగినట్లు రూరల్ ఎస్‌ఐ సుమన్ తెలిపారు. గ్రామానికి చెందిన దాసరి పెద్ద అంకాలుపై అల్లుడు చిన్నఅంకాలు సోమవారం పదునైన ఆయుధంతో దాడి చేయడంతో తీవ్రం గాయాలయ్యాయి. ప్రాథమిక చికత్స కోసం ఒంగోలు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మార్కాపురం టౌన్: ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా కన్వీనర్లు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జి అన్నపురెడ్డి వాసుదేవరెడ్డి కోరారు. మార్కాపురం పట్టణ, రూరల్, తర్లుపాడు మండలాలకు సోషల్ మీడియా ప్రతినిధులను నియమించినట్లు ఆయన తెలిపారు. పట్టణ కన్వీనర్‌గా కె.సందీప్, కో కన్వీనర్లుగా ఎల్లకర రంగ, ఎస్‌కే జావీద్‌బాషా, సీహెచ్ దినేష్, నాలి రజని, మండల కన్వీనర్‌గా కొలగట్ల శివారెడ్డి, కో కన్వీనర్లుగా జి.చెన్నారెడ్డి, ఎల్.శేఖర్, కె.అల్లూరయ్య యాదవ్, పి. కొండారెడ్డిలను నియమించారు. తర్లుపాడు మండల కన్వీనర్‌గా నూనె ఇంద్రసేనారెడ్డి, కో కన్వీనర్లుగా తారక సాయి, ఇండ్ల దాసు, పి.రామయ్య, కృష్ణయాదవ్‌లను నియమించినట్లు వాసుదేవరెడ్డి వివరించారు.

పొగాకు తోటల్లో అంతరసేద్యం చేయాలి



పొగాకు తోటలను పరిశీలిస్తున్న రైతుమిత్ర బృందం

కందుకూరు: ప్రస్తుత పరిస్థితుల్లో పొగాకు రైతులు తోటల్లో అంతర సేద్యం చేయాలని రైతుమిత్ర బృందం అధికారులు సూచించారు. రైతు మిత్ర బృందాలు సోమవారం ఒకటి, రెండు వేలం కేంద్రాల పరిధిలోని పలుకూరు, నరిశెట్టివారిపాలెం, కోవూరు, నందనవనం, కూనిపాలెం, ఉప్పలపాడు, పోలినేనిపాలెం గ్రామాల్లో పర్యటించి పొగాకు తోటలను పరిశీలించారు. అంతర సేద్యం చేయడం వల్ల తోటలు ఏపుగా పెరిగి ఆకులు వస్తాయని తెలిపారు. అలాగే లింగార్షక బుట్టలు, జిగురు అట్టలు ఏర్పాటు, తోటల అంచుల్లో బంతి, జొన్న, ఆముదం వంటి మొక్కలు వేయడం వల్ల తెగుళ్ల ఉధృతి తెలుస్తుందన్నారు. అలాగే పొగాకు లద్దెపురుగు నివారణకు ప్రొక్లెం 5 గ్రాముల మందును 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే నివారించవచ్చని తెలిపారు. పక్వానికి వచ్చిన ఆకులను రెల్చాలని, బ్యారన్ కాల్చే సమయంలో క్యూరోమీటర్ వాడడం వల్ల అగ్నిప్రమాదాలను నివారించవచ్చన్నారు. క్యూరింగ్ చేసే సమయంలో టార్పాలిన్ పట్టలను వాడాలని, పొగాకు అన్య పదార్థాలను వేరు చేయాలని సూచించారు. పొగాకు మండెలను వారానికి ఒకసారి తిప్పుకోవడం వల్ల పొగాకు నాణ్యత దెబ్బతినకుండా ఉంటుందన్నారు. 2022–23 సీజన్‌కు నాణ్యమైన పొగాకు పండించాలని సూచించారు. కార్యక్రమంలో వేలం సూపర్నిడెంట్ సిద్దరాజు, సీటీఆర్‌ఐ ప్రధానశాస్త్రవేత్త అనూరాధ, ఐటీసీ, జీపీఐ, ఏఓఐ మేనేజర్లు వెంకట్రావ్, ఉన్న శ్రీనివాసరావు, ప్రసాద్, ఒకటి, రెండవ వేలం కేంద్రాల నిర్వహణాధికారులు చైన్‌రామ్‌మీనా, రాజగోపాల్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు ఎస్‌ఆర్‌ఎస్ హర్ష, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళాదినోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న షానాజ్ బేగం

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్‌ఆర్ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సభకు అధ్యక్షతన వహించిన ఐక్యు ఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులను సమానంగా భావించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. సరోజినీనాయుడు సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని రచించిన రచనలు సామాజిక విప్లవాన్ని తీసుకొని వచ్చాయన్నారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ షేక్ షానాజ్ బేగం మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే మహిళలు అన్ని రంగాల్లో రాణించవచ్చన్నారు. అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ శంకర్‌రావు మాట్లాడుతూ మహిళలు సమాజపు పోకడలకు గురికాకుండా తమకు తాముగా ఆలోచించే శక్తిని సంపాదించుకోవాలన్నారు. కార్యక్రమంలో సాధికారత విభాగం సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


వాహనాలకు జరిమానా



స్పీడ్ గన్‌తో వాహనాలకు జరిమానా విధిస్తున్న ఎస్సై ఫిరోజ్‌ఫాతిమా

సింగరాయకొండ: జాతీయ రహదారిపై పరిమితికి మించి వేగంగా వెళ్తున్న 100 వాహనాలకు సోమవారం జరిమానా విధించినట్లు ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా తెలిపారు. మండలంలోని పెరల్ డిస్టిలరీ వద్ద స్పీడ్ గన్ ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని అంచనా వేశామని, హద్దు మీరి ప్రయాణించిన ఒక్కో వాహనానికి రూ.400 చొప్పున మొత్తం రూ.40 వేలు జరిమానా విధించామని ఎస్సై వివరించారు. ఆమ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రేడియం స్టిక్కర్లతో ప్రమాదాల నివారణ



జాతీయ రహదారిపై రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై ఖాదర్‌బాషా

టంగుటూరు: ఎస్పీ మలికా గర్గ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రేడియం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. మండలంలోని ప్రధాన రోడ్లతోపాటు జాతీయ రహదారిపై సోమవారం రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ.. రాత్రి సమయంలో వాహనదారులను అప్రమత్తం చేసేలా రోడ్ల మూలమలుపుల వద్ద, వంతెనల వద్ద, డివైడర్లకు రేడియం స్టిక్కర్లు అమర్చామన్నారు. వాహదారులు భద్రతా ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని చెప్పారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పరీక్షలకు 295 మంది హాజరు



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

పొమూరు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ ద్వితీయసంవత్సరం 3వ సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభబయ్యాయి. పరీక్షలకు 295 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్లు మూర్తి మహాలక్ష్మయ్య, షేక్ సమీర్‌లు తెలిపారు. మొదటిరోజు ఇంగ్లిష్ పరీక్షకు వివేకా ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీకళాశాల కేంద్రంలో మొత్తం 203 మందికిగాను 186 మంది హాజరైనట్లు, 17 మంది గైర్హాజరైనట్లు సీఎస్ మహాలక్ష్మయ్య తెలిపారు. ఈటీఎస్ అండ్ ఎల్ డిగ్రీకళాశాల కేంద్రంలో 111 మందికి గాను ఇద్దరు గైర్హాజరైనట్లు సీఎస్ సమీర్‌బాషా తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పాఠశాలలో మొక్కలు నాటుతున్న శ్రీనివాసులు, ఉపాధ్యాయులు

గుడ్లూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చినలాటరఫి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అన్నారు. మండలంలోని నరసాపురం ప్రాథమిక పాఠశాలలో రైతన్న ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. మానవ మనుగడకు ప్రాణాధారమైన మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంక్షరించుకోవాలిన బాధ్యత కూడా ఉందన్నారు. ఉపాధ్యాయలు, ఫౌండేషన్ చైర్మన్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి



బాలికలకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కందుకూరు రూరల్: వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరవని అర్బన్ వైద్యాధికారి బ్యూలాగ్రేస్ అన్నారు. స్థానిక పొమూరు రోడ్డులోని కేజీబీవీ జూనియర్ కాలేజీ బాలికల వసతి గృహంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బాలికలకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు గురించి వివరించారు. పరీక్షలు దగ్గర పడుతున్నందున ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలన్నారు. హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ స్వాతి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, ఏఎన్‌ఎం సుజాత, ఆశాకార్యకర్త చిన్నమ్మాయిలు పాల్గొన్నారు.

60 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాసగౌడ్

హనుమంతునిపాడు: వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 7, 8 తరగతుల విద్యార్థులు 60 మందికి నేత్ర పరీక్షలు చేశారు. పరీక్షల్లో ఆరుగురికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి వైద్యులు తెలిపారు. హెచ్‌ఎం జీవీ సురేష్‌బాబు పాల్గొన్నారు.

మెరుగైన విద్యా బోధనతో విద్యాభివృద్ధి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ

సీఎస్‌పురం: విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించడం ద్వారా విద్యాభివృద్ధి సాధించాలని ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. మండలంలోని ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా లేదా, భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అనే వివరాలను విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా బోధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కమ్మనేతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నటరాజ అలంకారంలో స్వామివారు



ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

పొదిలి రూరల్: మహాశివరాత్రి సందర్భంగా పొదిలిలో జరుగుతున్న పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడో రోజు గురువారం చంద్ర వాహనంపై నటరాజ అలంకారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి పండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పార్వతీ పరమేశ్వరిని ఉత్సవ మూర్తులను పూలతో ప్రత్యేకంగా అలంకరించి పొదిలి పురవీధుల్లో ఊరేగించారు. ఉభయదాతలు యాదాల వెంకటేశ్వర్లు, మంచికంటి సుధీర్‌కుమార్, సునీల్‌కుమార్, టంగుటూరి సూర్యనారాయణ, చంద్రపాటి వెంకట సీతారామాంజనేయప్రసాద్‌లు ప్రత్యేక పూజలు చేసి తమ మెక్కులు తీర్చుకున్నారు. అనంతరం నైవేద్యాలు చెల్లించి తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.

20లోగా ఈ క్రాప్ చేయించుకోవాలి



రైతులకు సూచనలిస్తున్న ఏఓ వెంకటేష్

మద్దిపూడి: రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను ఈ నెల 20వ తేదీలోగా ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ తెలిపారు. మండలంలోని గంగపాలెం గ్రామంలో వరి పైరును సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆర్బీకేల్లో సిబ్బందిని సంప్రదించి ఈకేవైసీ కూడా చేయించుకోవాలని చెప్పారు. ఈ క్రాప్‌లో నమోదైన రైతులకు మాత్రమే నష్టపరిహారం, సున్నావడ్డీ రుణాలు, మద్దతు ధర వర్తిస్తాయని స్పష్టం చేశారు. పీఎం కిసాన్ పథకం నగదు జమ కావాలంటే మీసేవ లేదా సీఎస్‌సీ సెంటర్‌లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

ముండ్లమూరు: మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సంపత్‌కుమార్ తెలిపారు. పసుపుగల్లు గ్రామానికి చెందిన బాలిక దర్శిలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చింది. ముండ్లమూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయల్దేరింది. ఆ తర్వాత సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. బంధువుల ఇళ్ల వద్ద వెతికారు. ఆచూకీ లేకపోవడంతో సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గ్రామాభివృద్ధికి అడుగడుగునా అడ్డుపుల్ల



కాకుటూరివారిపాలెె గ్రామ సచివాలయం



నిబంధనలకు విరుద్ధంగా సచివాలయం మరుగుదొడ్డి ట్యాంకుపై పసుపు రంగు(ఫైల్)

- సచివాలయం, ఆర్బీకే నిర్మాణాలను కోర్టుకెళ్లి అడ్డుకున్నారు
- పంచాయతీ కార్యదర్శులను బెదిరించడం పరిపాటిగా మారింది
- టీడీపీ సర్పంచి, ఆమె కుమారుల తీరుపై వైఎస్సార్ సీపీ నేతల ధ్వజం

టంగుటూరు: మండలంలోని కాకుటూరివారిపాలెం గ్రామ టీడీపీ సర్పంచి, ఆమె కుమారులు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యురాలు తొట్టెంపూడి నవనీతమ్మ విమర్శించారు. సోమవారం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శిని రోజూ బెదిరిస్తూ, బదిలీపై వెళ్లిపోయే విధంగా చేస్తున్నారన్నారు. గ్రామ సర్పంచిగా గెలిచిన వెంటనే నిర్మాణంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం పనులను కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని మండిపడ్డారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో భారీ చెట్టును పంచాయతీ కార్యదర్శికి తెలియకుండా, ఎలాంటి ఉత్తర్వులు లేకుండా సర్పంచి కుమారులు నరికించి టంగుటూరులో అమ్ముకున్నారని, దీనిపై అధికారులను విచారణ కోరగా క్రను రాత్రికి రాత్రే ఆస్పత్రికి చేర్చి పంచాయతీ కార్యదర్శిని బెదిరించారని వివరించారు. తాత్కాలిక సచివాలయం ఆవరణలో మరుగుదొడ్డి నిర్మించి, నిబంధనలకు విరుద్ధంగా దిమ్మె కట్టి దానికి పసుపు రంగు పూశారని, దానిపై నీళ్ల ట్యాంకుకు కూడా పసుపు రంగు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు పెట్టకుండా సర్పంచి కుమారులు కార్యదర్శి మీద ఒత్తిడి తేవడం నిజం కాదా అని ప్రశ్నించారు. గ్రామం అభివృద్ధి చెందితే వైఎస్సార్ సీపీకి మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతోనే సర్పంచ్, ఆమె కుమారులు అడ్డుపుల్లలు వేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీలో పరిణామాలను ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని చెప్పారు. సమర్థుడైన పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ఎంపీటీసీ కోరారు.

భక్తిశ్రద్ధలతో మహా మృత్యుంజయ హోమం



మహా మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్న అర్చకులు



నారాయణస్వామి ఆలయంలో భక్తుల పూజలు

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో సోమవారం మహా మృత్యుంజయ హోమం వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నారాయణస్వామి ఆలయంలో ఈ నెల 12 నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, వేద పారాయణం, రుద్రహోమం, మహా మృత్యుంజయ హోమం, ఆయుష్య హోమం, లఘు పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దాతలు బోయమడుగుల ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతి రెడ్డి, వెంకటసుబ్బమ్మ దంపతులు మహా మృత్యుంజయ హోమం చేపట్టారు. రాత్రికి శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి, నారాయణస్వామి వారలకు శేష వాహన సేవ, గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు అన్నదానం చేశారు.

ప్రభుత్వ భూమిలో ఆక్రమణల తొలగింపు



ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్న ఎంపీడీఓ

వెలిగండ్ల: మండలంలోని మొగళ్లూరుపల్లిలో వాగుపోరంబోకు భూమిలో ఎంపీడీఓ టి.సుకుమార్, రెవెన్యూ శాఖ, పోలీసులు సోమవారం సాయంత్రం ఆక్రమణలను తొలగించారు. గ్రామంలో సర్వే నంబర్ 266లో 1.75 ఎకరాలు, 267లో 1.32 ఎకరాలు ఉంది. ఆ భూమి విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం జరుగుతుంది. దీనిపై ఒంగోలులో జరిగిన స్పందనలో ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఓ సూచనలను పాటిస్తూ ఎంపీడీఓ టి.సుకుమార్, పంచాయతీ కార్యదర్శి బి.కొండయ్య, ఆర్‌ఐ, వీఆర్‌ఓ, పోలీసులు ఆక్రమణలను తొలగించారు. ఎవరైనా ఆ భూమిలోకి దిగితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహాశివరాత్రికి పటిష్ట బందోబస్తు



లింగసముద్రం కోటయ్య మందిరం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు

లింగసముద్రం: మహాశివరాత్రిని పురస్కరించుకొని తిరుమణిశెట్టి కోటయ్య మందిరం, మొగిలిచర్లలోని దత్తాత్రేయస్వామి మందిరాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు గుడ్లూరు సీఐ సుబ్బారావు ఎస్సై అవుల వెంకటేశ్వర్లు అన్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లను సోమవారం వారు పరిశీలించారు. మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి మందిరం వద్ద ఏర్పాట్ల గురించి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ సీఐకి వివరించారు. లింగసముద్రంలోని తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లను, పార్కింగ్ స్థలాల గురించి నిర్వాహకులు వివరించారు. సీఐ మాట్లాడుతూ మందిరాల వద్ద తాగునీటి సౌకర్యం, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూడాలన్నారు. ఆయన వెంట వలేటివారిపాలెం ఎస్సై సుదర్శన్ యాదవ్, సిబ్బంది ఉన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి



ప్రమాణస్వీకారం చేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

పొమూరు: వాసవీక్లబ్ నూతన కమిటీ సభ్యులు సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని వాసవీ క్లబ్ నాయకుడు వెలుగూరి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక పద్మావతి అతిథి గృహంలో సోమవారం వాసవీక్లబ్, వాసవీ వనితాక్లబ్, వాసవీ కపుల్‌క్లబ్ నూతన కమిటీ సభ్యుల ఎంపిక, ప్రమాణస్వీకారం నిర్వహించారు. వాసవీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా డీవీ మనోహర్, రాచమడుగు వేణు, వనితాక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా బచ్చు ఝాన్సీరాణి, తెలనాకుల స్వాతి, కపుల్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా చిన్ని వెంకటరమణయ్య, మొగుళ్లూరి మధులను ఎన్నుకుని ప్రమాణస్వీకారంచేయించి పత్రం అందజేశారు. కోట సురేష్, సోమిశెట్టి శ్రీనివాసులు, ఇమ్మడిశెట్టి సుజాత, దరిశి మస్తాన్‌రావు, ముప్పసాని రాఘవ, సేగు క్రిష్ణయ్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.